W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ANN తెలుగు







18-2-2026 వరంగల్



08

## రాజకీయ పంతం నెగ్గించుకున్న అత్త కోడలు

తొర్రూరు మున్సిపాలిటీని కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్యలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంబురాలు జరుపుకున్నారు.



07

## ఏఈ తప్పిదంతో తాత్కాలిక కార్మికునికి విద్యుత్ ప్రమాదం

హనుమకొండ కేయూ పరిధిలోని పలివేల్పుల వద్ద సోమవారం మధ్యాహ్నం 11 కెవి విద్యుత్ స్తంభాల వైర్లను సరి చేయడం కోసం ఏఈ ఆదేశాల ప్రకారం ఎల్ సి తీసుకోవడం జరిగిందని తెలుస్తోంది. కాగా ఏ ఈ అజాగ్రత్త తో రాంగ్ ఎల్ సి కారణంగా విద్యుత్ స్తంభం ఎక్కిన మరుక్షణమే విద్యుత్తు సరఫరా కావడంతో విద్యుత్ ప్రమాదం సంభవించిందని ఈ ప్రమాదంలో తాత్కాలిక కార్మికుడు అయిన మునిపెల్లి శ్రీనివాస్ కాలిన గాయాలతో కింద పడిపోయాడు.



05

# తొర్రూరు మున్సిపాలిటీ హస్తగతం

- డ్రా పద్ధతిలో ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లు
- చైర్మన్‌గా తూనం శ్రవణ్, వైస్ చైర్మన్‌గా రజిని ఎన్నిక
- ఉత్కంఠకు తెర.. పంతం నెగ్గించుకున్న అత్తా కోడళ్ళు

తొర్రూరు మునిసిపాలిటీ హస్తగతమైంది. ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అత్తా కోడళ్ళు ఇద్దరూ పట్టుబట్టి ఎర్రబెల్లికి చెక్ చెప్పి.. మునిసిపాలిటీని గెలుచుకున్నారు. తొర్రూరు పట్టణంలో తీవ్ర ఉద్రిక్తతల నడుమ తొలి రోజు వాయిదా అనంతరం స్థానిక మున్సిపాలిటీ రెండో పాలకవర్గం మంగళవారం కొలువుదీరింది. డ్రా విధానంలో చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది. **తొర్రూరు, మహా**





## బోరుమన్న ఎర్రబెల్లి

తొర్రూర్ మున్సిపాలిటీని బీఆర్ఎస్ కోల్పోవడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల ఉద్రిక్తతల నేపథ్యంలో దయాకర్ రావును నర్సింహులపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎర్రబెల్లి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.



## కాంగ్రెస్‌కు లక్కీడ్రా

04

- జనగామ, తొర్రూర్ రెండూ కాంగ్రెస్సే
- ఉద్రిక్తతల నడుమ ఎన్నికలు..
- జనగామ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత.. తొర్రూరు ఏకపక్షం
- చివరిదాకా ప్రయత్నించిన పల్లా రాజేశ్వరరెడ్డి
- జనగామను గట్టెక్కించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి












ఎవరు ఔనన్నా.. కాదన్నా

# తెలంగాణ జాతిపిత కెసిఆరే

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ తూర్పులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణ జన్ముడు కేసీఆర్

మాజీ ఎంపీ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్

**మహా వరంగల్ బ్యూరో:** స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయని మహనీయుడు తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. మంగళవారం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉద్యమ నేత మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కటౌట్ కు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తో కలిసి బోయినపల్లి వినోద్ కుమార్ పాలాభిషేకం చేసారు. అనంతరం వారు బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల తో కలిసి భారీ కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముఖ్య అతిథి బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధమై ఉద్యమాన్ని నడిపారని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసిన మహానాయకుడు కారణజన్ముడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలకు సిద్ధమై, స్వరాష్ట్రం కోసం తనని తాను మరిచి, లక్షలాది మంది తెలంగాణ బిడ్డల ఆకాంక్షలను తన ఊపిరిలో మోసుకెళ్లిన మహానాయకుడు కేసీఆర్ అని ఆనాడు ప్రత్యేక తెలంగాణ కల అసాధ్యం అని అనుకున్న సమయంలో, ఉద్యమాన్ని ఉధృతంగా మార్చిన నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. జైలులు, నిర్బంధాలు, అవమానాలు ఎదుర్కొని కూడా వెనకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చూపిన ఉద్యమ సూర్యుడు కేసిఆర్ అని అన్నారు.

అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఎవరు ఔనన్నా కాదన్నా తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఏ అని తెలంగాణ ఉద్యమ చరిత్రను ఎవరూ మార్చలేరని నన్నపునేని ఖరా కండీగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనే అసాధ్యం అన్న మాటను సుసాధ్యం చేసిన గొప్ప దార్శినికుడని అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ నాయకత్వంలో అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నామని, కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడిగా చరిత్రలో నిలిచి పోయారని పేర్కొన్నారు. కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులు, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి చారిత్రక కార్యక్రమాల ద్వారా తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని తెలంగాణ అంటే పేదరికం కాదు, తెలంగాణ అంటే అభివృద్ధి, గౌరవం, ఆత్మవిశ్వాసం అని దేశానికి చాటి చెప్పిన మహానటి అని మహనీయుడని
కేసీఆర్ ఆలోచనలే తెలంగాణకు దిశానిర్దేశం చేశాయని తెలిపారు.
అనంతరం తూర్పు నియోజకవర్గంలోని దాదాపు అన్ని డివిజన్ల పరిధిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తల నడుమ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కేక్ కటింగ్ లు చేసి కేసిఆర్ జన్మదిన సంబరాలు జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ




కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్ల రవి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు రాజు పటేల్, ప్రదీప్, నియోజకవర్గ ముఖ్య నాయకులు గోరంట్ల మనోహర్ దాచేపల్లి సీతారాం, ఇన్చార్జీలు, యువజన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలీస్ క్రీడల్లో సత్తా చాటిన వరంగల్ కమిషనరేట్

## తొలి గోల్డ్ మెడల్‌తో బోణి కొట్టిన మౌనిక



**హన్మకొండ మహా:** సైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం ప్రారంభమైన నాలుగవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ డ్యూటీ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు బంగారు పతకంతో బోణి కొట్టారు. ఈ క్రీడల్లో మొదటగా నిర్వహించిన పది కిలోమీటర్ల పరుగు పందెంలో వరంగల్ రిజర్వ్ విభాగానికి చెందిన గూగులోత్ మౌనిక 10 కిలో మీటర్ల పరుగులో గోల్డ్ మెడల్ సాధించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పతకాల ఖాతాను ప్రారంభించింది. ఈ మెడల్ సాధించిన మౌనిక కు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలిపారు.

# బోరుమన్న ఎర్రబెల్లి

## తొర్రూరు మున్సిపాలిటి కోల్పోయిన బిఆర్ఎస్

## కన్నీళ్ళు పెట్టుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

### కష్టపడి పని చేసిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలంటూ ఆవేదన

**మహబూబాబాద్, మహా:** తొర్రూర్ మున్సిపాలిటీని బీఆర్ఎస్ కోల్పోవడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల ఉద్రిక్తతల నేపథ్యంలో దయాకర్ రావును నర్సింహుల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎర్రబెల్లి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన గులాబీ కార్యకర్తలకు నేను ఏం సమాధానం చెప్పాలంటూ కన్నీరుమున్నీరయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా పని చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఉండాలా.. వద్దా అని ఎర్రబెల్లి దయాకర్‌రావు కన్నీరు పెట్టుకున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా అధికారులు వ్యవహరించడం అత్యంత దుర్మార్గమన్నారు. మెజారిటీ కౌన్సిలర్ స్థానాలు బీఆర్ఎస్ కు దక్కినా అధికార పార్టీ కుట్రలతో అధికార యంత్రాంగం కుమ్మక్కవడం వల్లే తమకు అన్యాయం జరిగిందన్నారు.

#### బీఆర్ఎస్ శ్రేణుల నిరసన..

మరోవైపు.. తొర్రూరు మున్సిపల్ ఆఫీస్ దగ్గర బీఆర్ఎస్ శ్రేణులు



నిరసనకు దిగారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో మెంబర్‌గా అనర్హురాలంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ తమను బెదిరించారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు.

# వైద్యులు సిబ్బంది తమ ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించాలి



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మంగళవారం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండ లోనీ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం తో పాటు ఎల్కుర్తి లో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నిర్వహిస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిపోర్టులను పరిశీలించి చేరుకోవలసిన లక్ష్యాల గురించి దిశా నిర్దేశం చేశారు. ఆరోగ్య మహిళ క్లినిక్ల ద్వారా మహిళలందరికీ ఉచితంగా పరీక్షలు, చికిత్సలు అందించడం జరుగుతుందని, సాధారణంగా స్త్రీలలో రక్తహీనత అధిక బరువు క్యాన్సర్, హైపర్ టెన్షన్ ,డయాబెటిస్, జననేంద్రియాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు చికిత్సలు చేస్తారని తెలిపారు. మహిళలందరూ కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు. వైద్యుల తో పాటు ప్రతి ఒక్క ఉద్యోగి వారి ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజు, డాక్టర్ మౌనిక, సిసి నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రాచీన ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన స్వయం శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో జిల్లా జడ్జి విజయలక్ష్మి ప్రత్యేక అభిషేకలతో పాటు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ బంగారు శ్రీనివాస్ వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బెడద వీరన్న 37వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిన దూడయ్య యాదవ్, ధర్మకర్తలు సిరబోయిన గిరి నలివల శివకుమార్ కలకోట్ల శ్రీలత కుమార్, మిల్స్ కాలని హౌస్ ఆఫీసర్ బొల్లం రమేష్ , ఎస్సై శ్రావన్ సిబ్బంది తో కలిసి ఆలయ ఈవో వెంకట్రావు, అయ్యగారు శుంబు లింగం, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కార్మిక సమస్యలపై సమిష్టిగా పోరాడుదాం

**తొర్రూరు మహా:** దంతాలపల్లి మండలం దొనకొండ గ్రామంలో మంగళవారం తెలంగాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దైద సాగర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దొనకొండ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పొన్నం యాకయ్య, ఉపాధ్యక్షులుగా చిల్ల సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శిగాకొంపెల్లి మల్సూరు,కోశాధికారిగా ఉప్పుల నరసింహ చారి కార్యదర్శి పొన్నం సాలయ్య, సహాయ కార్యదర్శులు జటంగి లింగయ్య, చొప్పరి గణేష్, బోయిని బిక్షం, చొప్పరి మల్లయ్య ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం యాకయ్య మాట్లాడుతూ మీరంతా నన్ను నమ్మి నాకు ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిస్వార్థతతో నిర్వర్తిస్తానని కార్మికుల సమస్యల కోసం సమిష్టిగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీకేఎస్ నాయకులు పాల్గొన్నారు



# కాంగ్రెస్‌కు లక్కీడ్రా

## కాంగ్రెస్ వశమైన జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలు





**జనగామ తొర్రూర్, మహా:** రెండు రోజుల హైడ్రామా తరువాత జరిగిన జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎట్టకేలకు కాంగ్రెస్ విజయం సాధించింది. మున్సిపాలిటీ కోసం జరిగిన ఓటింగ్ లో రెండు చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో నిర్వహించిన లక్కీ డ్రాలో కాంగ్రెస్ పార్టీని అదృష్టం వరించింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు.

### లక్కీడ్రాలో జనగామ మున్సిపాలిటీ సొంతం చేసుకున్న కాంగ్రెస్

జనగామ మున్సిపాలిటీ ఎన్నికల్లో గత రెండు రోజులుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. అత్యంత ఆసక్తికరంగా సాగిన పోరులో కాంగ్రెస్ పార్టీ జనగామ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మెజార్టీ తేల్చేందుకు ఓటింగ్ నిర్వహించారు. ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థికి 16 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి గోపగొని సుగుణాకర్‌కు కూడా సరిగ్గా 16 ఓట్లు వచ్చాయి. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో (టై కావడంతో), ఎన్నికల అధికారి నిబంధనల ప్రకారం 'డ్రా' ప్రక్రియ పాటించారు. ఈ లక్కీ డ్రాలో అదృష్టం కాంగ్రెస్ పార్టీని వరించింది. దీంతో జనగామ మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కడకంచి బాలమణి ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు.

### లక్కీడ్రాలో తొర్రూర్‌లో కాంగ్రెస్ విజయం

తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థికి సమానంగా ఓట్లు రావడంతో ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల అధికారి డ్రా పద్ధతిలో విజేతను నిర్ణయించారు. డ్రా తీయగా కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. దాంతో తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా తూణం శ్రవణ్ ఎన్నికైనట్లు ప్రకటించారు.

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అరెస్ట్

మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఎంపీ కడియం కావ్య అక్రమంగా ఓటు వేస్తున్నారని ఆరోపిస్తూ ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఎంపీకి అక్రమ ఓటు వేసే హక్కు ఎక్కడిదని ఎర్రబెల్లి ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, ఎర్రబెల్లి దయాకర్ రావుకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు మాజీ మంత్రి ఎర్రబెల్లిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసులు ఆయనను నరసింహులపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎర్రబెల్లిని అక్రమంగా అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనలు చేపట్టారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకం







**మహా వరంగల్ బ్యూరో:** గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి లో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం నాలుగు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. మంగళవారం నిర్వహించిన రెండవ విడతలో భాగంగా రాయపర్తి, నర్సంపేట, ఖనాపూర్, దుగ్గొండి మండలాలకు చెందిన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలకు మంచి జరగాలంటే సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టం 2018పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశం అన్ని ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కల్పించి, గ్రామ పరిపాలనను ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో నేర్పించడమేనని కలెక్టర్ తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం గీసుగొండ మండలంలోని అరేపల్లి, ఎలుకుర్తి గ్రామ పంచాయతీలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలుకుర్తి లో 10 వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. ఇష్టపడి చదివి ఉన్నతి శిఖరాలు అధిరోహించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ సందర్శించి, గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులు, మౌలిక వసతులు, లైన్ డిపార్ట్మెంట్ల కార్యకలాపాలను పరిశీలించారు. సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రామ్ రెడ్డి, డీపీఓ కల్పన , డీఈఓ రంగయ్య నాయుడు, డీఎంహెచ్ఓ సాంబశివ రావు, డి డబ్ల్యూ ఓ రాజమణి సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎఫ్‌సిఆర్ఐ వార్షికోత్సవ వేడుకలు



**మహా వరంగల్ బ్యూరో:** సిద్దిపేట లోని ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో 10వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డాక్టర్ సీ సువర్ణ తో కలిసి కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. విద్యార్థులు చెట్ల నుంచి తయారు చేసిన పలు పదార్థాలను రుచి చూశారు. అనంతరం ఆర్టిఏ చీఫ్ కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి ఇతర అటవీ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థు లనుద్దేశించి మంత్రి కొండా సురేఖ ప్రసంగించారు. పది సంవత్సరాల్లో ఎఫ్‌సిఆర్ఐ తెలంగాణ హరితాభివృద్ధికి కీలక వేదికగా ఎదిగిందని తెలిపారు.



అడవుల పరిరక్షణ, వాతావరణ మార్పుల నియంత్రణ, జీవ వైవిధ్య సంరక్షణలో నైపుణ్యం కలిగిన యువతను తయారు చేయడంలో సంస్థ ముందంజలో ఉందన్నారు. విద్యా ప్రమాణాలు, పరిశోధన, మౌలిక వసతులు గణనీయంగా అభివృద్ధి చెందాయని ప్రశంసించారు. ఖాళీ అధ్యాపక పోస్టుల భర్తీ, సీనియర్ ఫ్యాకల్టీ నియామకం, మౌలిక వసతుల బలోపేతంపై ప్రతిపాదనలు పంపాలని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని భర్తీ చేస్తామన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని, ఫారెస్ట్రీలో ఉన్న విస్తృత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థు లను సన్మానించారు. అనంతరం స.హ చట్టం చీఫ్ కమిషన ర్ జి. చంద్రశేఖర్ రెడ్డి ఎఫ్ సి ఆర్ ఐ బలోపేతానికి పలు కీలక సూచనలు చేశారు. బి.ఎస్.సి (ఫారెస్ట్రీ) ప్రవేశాల్లో ఇంటర్ మార్కులు ర్యాంక్‌కు సముచిత ప్రాధాన్యం కల్పించేలా అర్హత ప్రమాణాలను పునర్విమర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యవన విశ్వవిద్యాలయం ఉప కులపతి రాజారాం రెడ్డి, సీసీఎఫ్ లు ప్రియాంక వర్గీస్, ఎస్ జె ఆశా, ఏసీఎఫ్ కవిత ఇతర ఆద్యపక సిబ్బంది తో



పాటు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహా పత్రిక



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి
### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను త్వరగా పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వరంగల్, నర్సంపేట,వర్ధన్నపేట నియోజకవర్గాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటివరకు 47.79 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా చర్యలు తీసుకుంటూ ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా రివిజన్ ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఆహార నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలి

### హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ మహా:** జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, హాస్టల్స్ పై ఆహార నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసేలా తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తదితరులతో కలిసి కలెక్టర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, విద్యా శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మజీ జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలు, జారీ చేసిన లైసెన్సులు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, హాస్టల్స్ పై ఫుడ్ సేఫ్టీ మున్సిపల్ అధికారుల సంయుక్త బృందాలతో వారానికి కనీసం మూడు రోజులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వారాంతంలో తనిఖీల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డీఈవో గిరిరాజ్ గౌడ్, డిసిఎస్ఓ వాజిద్ అలీ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీ హస్త గతం







**తొర్రూరు, మహా:** తొర్రూరు పట్టణంలో తీవ్ర ఉద్రిక్తతల నడుమ తొలి రోజు వాయిదా అనంతరం స్థానిక మున్సిపాలిటీ రెండో పాలకవర్గం మంగళవారం కొలువుదీరింది. డ్రా విధానంలో చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది.అధ్యక్షులుగా రెండో వార్డ్ కౌన్సిలర్ తూనం శ్రావణ్ కుమార్,ఉపాధ్యక్షురాలిగా 14వ వార్డు కౌన్సిలర్ సోమ రజినిలు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక పురపాలక కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో గణేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు.మధ్యాహ్నం 12.30 గంటలకు అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా మద్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగి రెండు గంటల్లోనే ముగిసింది. తొలుత చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల పంపకాలపై ఏకాభిప్రాయానికి రావాలని అధికారులు కోరగా చైర్మన్ మాకంటే మాకేం అంటూ ఇరుపార్టీల నాయకులు పట్టు పట్టారు. ఓ సమయంలో కాంగ్రెస్ కు చైర్మన్ పదవి,బీఆర్ఎస్ కు వైస్ చైర్మన్ పదవి తీసుకోవాలంటూ అధికార పార్టీ నాయకులు ప్రతిపాదన చేయగా దానికి ప్రతిపక్ష నాయకులు ససేమిరా అన్నారు. కాంగ్రెస్ పార్టీని వైస్ చైర్మన్ తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. దీంతో ఇరు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. సమయం గడుస్తుండడంతో డ్రా పద్ధతిలో ఎంపికకు ప్రిసైడింగ్ అధికారి ప్రతిపాదించారు. దానికి ఇరు పార్టీల కౌన్సిలర్లు అంగీకరించారు.దీంతో కాంగ్రెస్ నుంచి రెండవ వార్డ్ కౌన్సిలర్ తూనం శ్రావణ్ పేరును,బీఆర్ఎస్ నుంచి చకిలీల అలివేణి పేరును చైర్మన్ క్యాండిడేట్లుగా పార్టీల నాయకులు ప్రకటించి డ్రా తీసేందుకు ముందుకు వచ్చారు. ఇరువురి పేర్లు రాసి డబ్బాలో వేసి కౌన్సిలర్ల సమక్షంలో బయటకు తీయగా కాంగ్రెస్ అభ్యర్థి తూనం శ్రావణ్ పేరు వచ్చింది.దీంతో ఆయనను చైర్మన్ గా ప్రకటిస్తూ ఆర్డీవో గణేష్ నిర్ణయం తీసుకున్నారు. తదనంతరం వైస్ చైర్మన్ అభ్యర్థులుగా కాంగ్రెస్ నుంచి 14 వ వార్డు అభ్యర్థి సోమ రజిని, బీఆర్ఎస్ నుంచి 11వ వార్డు కౌన్సిలర్ కర్నె నాగరాజు ల పేర్లను ఇరు పార్టీల నాయకులు ప్రతిపాదించారు. ఇరువురి పేర్లను చీటీలపై రాసి డబ్బాలో వేసి రా తీయగా కాంగ్రెస్ అభ్యర్థి సోమ రజిని పేరు వచ్చింది.దీంతో ఆమెను వైస్ చైర్మన్ గా ఆర్డీవో ప్రకటించారు.తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి 9 మంది కౌన్సిలర్లు గెలుపొందగా,కాంగ్రెస్ పార్టీ నుంచి 7 కౌన్సిలర్లు గెలుపొందారు. బీఆర్ఎస్ కు అత్యధిక కౌన్సిలర్లు ఉండగా,కాంగ్రెస్ వరంగల్ ఎంపీ కడియం కావ్య,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిల ఎక్స్ అఫీషియో ఓట్లను నమోదు చేసుకోగా కాంగ్రెస్ బలం 9కి పెరిగింది. దీంతో ఇరు పార్టీల బలం సమానంగా మారింది. దీంతో ఎన్నికల అధికారి డ్రా పద్ధతిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు ప్రతిపాదించగా ఇరు పార్టీల కౌన్సిలర్లు అంగీకారం తెలిపారు. దీంతో కాంగ్రెస్ నుంచి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు దక్కాయి. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ అక్రమమంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఎన్నిక రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో ఓటు వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఉపయోగించుకుందని, రెండోసారి తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో వినియోగించుకోవడం అక్రమమని తెలిపారు. దీనిపై కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్నారు. తమను బెదిరించి డ్రా పద్ధతిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక చేపట్టారని, ఎన్నిక తమ ఆమోదంతో జరగలేదన్నారు.

## భారీగా మోహరించిన పోలీసులు

తొర్రూరు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికనే పద్యంలో తొలి రోజు ఘటనలను దృష్టిలో పెట్టుకొని భారీ సంఖ్యలో పోలీసు బలగాలను పట్టణంలో మోహరించారు. 144 సెక్షన్ అమలుపరిచి ఎక్కడా జనం గుమిగూడకుండా చర్యలు తీసుకున్నారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. గొడవలు చెలరేగకుండా ఆయా మండలాల్లో నాయకులను హౌజ్ అరెస్టు చేశారు. కంటాయపాలెం రోడ్డులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అరెస్టు చేసి నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. తొలి రోజు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రెండవ రోజు మహబూబాబాద్ ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పోలీస్ బలగాలను తోరూర్ పట్టణంలో మోహరించారు. దాదాపు 1000 కి పైగా పోలీసులను పట్టణం నలుమూలల ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమల్లో ఉంచుతూ జనం గుమిగూడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నిక ప్రక్రియ ముగిసింది.

# చిన్న పత్రికలపై సర్కార్ వివక్ష

## కదం తొక్కిన కలం కార్మికులు





**మహా వరంగల్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ... కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు,హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

# జెయిఇ (మెయిన్ ) 2026 ఫలితాలలో ఎస్ఆర్ ప్రభంజనం

## ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి

**మహా వరంగల్ బ్యూరో:** జెయిఇ (మెయిన్ )- 2026 (సెషన్ -1) వెలువడిన ఫలితాలలో ఎస్ ఆర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించి జాతీయ స్థాయిలో ఎస్. ఆర్ విజయ పథాకాన్ని మరోసారి ఎగుర వేసారు. జెయిఇ (మెయిన్ )-2026 (సెషన్ - ×) ప్రవేశ పరీక్ష లో ఎస్. ఆర్. విద్యా సంస్థ లకు చెందిన గిందాం యువన్ చంద్ర (ఏ. పి. పి.. నశీ . 260310083159) 99.93% సాధించి ఎస్. ఆర్.కీర్తి ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో నిలబెట్టారు. అభినవ్ కీతా (ఏ. పి. పి.. నె శీ. 260310133311) 99.91%, నిత్యంత్ రెడ్డి (ఏ. పి. పి.. నె శీ.260310402299) 99.84% మణికాశీత్ వెలగ (ఏ. పి. పి.నెశీ . 260310298087) 99.77% సాధించి ఎస్. ఆర్ కీర్తి ప్రతిష్ట ను జాతీయ స్థాయిలో నిలబెట్టినారు.జాతీయ స్థాయి లో వరుసగా 99.93%, 99.91%, 99.84%, 99.77%, 99.70%, 99.68%, 99.64% సాధించారు. జెయిఇ (మెయిన్ )-2026 (సెషన్ - ×) ఫలితాలలో ఎస్. ఆర్ విద్యాసంస్థలకు చెందిన 100 విద్యార్థులు పైగా 99 పెర్సన్టైల్ సాధించారు.

### విజయం సాధించిన విద్యార్థుల వివరాలు

అప్లికేషన్ నెశీ పర్సంటేజ్
గిందాం యువన్ చంద్ర
260310083159
99.93
అభినవ్ కీత
260310133311
99.91
నిత్యంత్ రెడ్డి
260310402299
99.84
మణికాశీత్ వెలగ
260310298087
99.77
ధీరజ్ కంచ
260310296157
99.70
చిట్టిమిళ్ల సాత్విక్
260310282162
99.68
గారెపల్లి వసుధ
260310121349
99.64
చిన్నమేటి సందీప్
260310295170
99.55
చాట్ల అర్ణవ్
260310567166
99.48
మరికంటి గ్రీష్మంత్ తేజ్
260310447323
99.34

విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సంతోషాన్ని తెలుపుతూ ఎస్ ఆర్.విద్యా సంస్థల చైర్మన్ వరదా రెడ్డి డైరెక్టర్లు శ్రీ. మధుకర్ రెడ్డి సంతోష్ రెడ్డి భవిష్యత్లో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తీకరించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాదిశీచేలా వారిని తీర్చి దిద్దు తామణి వారు ఈ సందర్బంగా ఆశ భావాన్ని వ్యక్తం చేశారు.








## 23వ డివిజన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని 23 వ డివిజన్ లో ఉద్యమ సూర్యుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నీలం రాజ్ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కేక్ కట్ చేసి స్థానికులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు రుద్ర వీరభద్రయ, వెంకన్న, మనుబోతుల పద్మకుమార్ ,భవానీ, మొగిలి,పసునూరి శ్రీనివాస్,శాపారపు ఉపేంద్ర, వెంకటేష్, సుమంత్, కొత్తపల్లి వినయ్, రాజేష్, సాంబ, రాజయ్య, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రమ వి.01 మోడల్ రాకెట్ ప్రయోగం

**నాలుగు ప్రొఫెషనల్ ఖగోళ టెలిస్కోపుల ఏర్పాటు**

**కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి**




**హన్మకొండ మహా:** ఎక్స్ప్లోరా – స్పేస్ ఎడ్యు కేషన్ ఇనిషియేటివ్ డ్రైవ్ లో భాగంగా ఫిబ్రవరి 18 నుంచి 27 వరకు వరంగల్ భద్రకాళి బండ్ వద్ద ప్రజల కోసం స్టార్ గేజింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి తెలిపారు. మంగళవారం హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట్రాంరెడ్డి మాట్లాడారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో, ఏటీడీఆర్ ఎల్ స్పేస్ రీసెర్చ్ ల్యాబ్, రిజిస్టర్డ్ ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి, నిట్ వరంగల్ అకాడమిక్ భాగస్వామ్యంతో, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం నాలుగు ప్రొఫెషనల్ ఖగోళ టెలిస్కోపులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చంద్రుడు, గ్రహాలు లోతైన ఆకాశ వస్తువుల పరిశీలనకు ప్రజలు, విద్యార్థులకు అవకాశం దక్కిందన్నారు. ఖగోళ పరిశీలనతో పాటు, వరంగల్లో ఐ ఎస్ ఆర్ ఓ మిషన్ గ్యాలరీ థీమ్ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా రుద్రమ వి.01 మోడల్ రాకెట్ ప్రయోగం నిర్వహించ బడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి, నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుద్ధి, ఇస్రో నిట్ నోడల్ ఆఫీసర్ ఆంజనేయులు, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.






# ఏఈ తప్పిదంతో కార్మికునికి విద్యుత్ ప్రమాదం

- ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కార్మికుడు
- ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడు
- ఏఈ తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు లక్ష నజరానా

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ కేయూ పరిధిలోని పలివేల్పుల వద్ద సోమవారం మధ్యాహ్నం 11 కెవి విద్యుత్ స్తంభాల వైర్లను సరి చేయడం కోసం ఏఈ ఆదేశాల ప్రకారం ఎల్ సి తీసుకోవడం జరిగిందని తెలుస్తోంది. కాగా ఏ ఈ అజాగ్రత్త తో రాంగ్ ఎల్ సి కారణంగా విద్యుత్ స్తంభం ఎక్కిన మరుక్షణమే విద్యుత్తు సరఫరా కావడంతో విద్యుత్ ప్రమాదం సంభవించిందని ఈ ప్రమాదంలో తాత్కాలిక కార్మికుడు అయిన మునిపెల్లి శ్రీనివాస్ కాలిన గాయాలతో కింద పడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న కొంతమంది స్థానికులు హుటాహుటిన ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా ఈ ప్రమాదానికి అక్కడ చికిత్స అందించలేమని డాక్టర్లు తెలపగా మరల బాధితుడిని వరంగల్ ములుగు రోడ్డు వద్ద ఉన్న గార్డియన్ హాస్పిటల్ కు తరలించి పూర్తి స్థాయిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం. ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యులు ఏ ఈ అని అక్కడి స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రమాదాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఏ ఈ అధికారి సదరు బాధితుడి కుటుంబాన్ని మభ్యపెట్టి ప్రలోభాలకు గురి చేసి ఈ విషయాన్ని పై అధికారులకు చెప్పకుండా ఉండడం కోసం బాధితుడి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల డబ్బులను ఎరచూపినట్లు సమాచారం. ఈ ప్రమాదం పై ఏ.ఈ ని సమర్థిస్తున్న ఓ ఎడిఈ అధికారి కూడా అతనికి సహకరించడం గమనార్హం. ఈ ఏ.ఈ పై గత కొంతకాలంగా అనేక అవినీతి ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. పైగా ఈ అధికారి ఒక యూనియన్ లో సంయుక్త కార్యదర్శిగా ఉంటూ అధికారాన్ని యూనియన్ పేరును అడ్డుపెట్టుకొని ప్రతి పనికో రేటుగా వసూళ్లకు పాల్పడుతున్నారని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అనేక విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ అవినీతి వసూళ్లకు ఓ తాత్కాలిక కార్మికుడు మధ్యవర్తిగా ఉన్నాడని విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా కన్స్యూమర్ల వద్ద ముడుపులు తీసుకోవడంతో పాటు బహుళ అంతస్తుల భవనాలను నిర్మించే బిల్డర్ల తో పాటు కాంట్రాక్టర్ల దగ్గర పర్సంటేజ్ లు ఇస్తేనే ఫైళ్లు మూవ్ చేయడం ఈ అధికారి నైజం గా మారిందని చెప్పవచ్చు. ఇప్పటికైనా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ అధికారి పై ఉన్నతాధికారులు అవినీతి పై ఆరా తీసి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటారా లేదా అని వేచి చూడాల్సిందే. ఇతని అవినీతి చీకటి బాగోతం పై మరిన్ని ప్రత్యేక కథనాలు ఆధారాలతో సహా త్వరలో మీ మహా పత్రికలో వెలబడనున్నాయి.





# రాజకీయ పంతం నెగ్గించుకున్న అత్త కోడలు

- ఎర్రబెల్లి రాజకీయ కుట్రలను తిప్పికొట్టిన ఎమ్మెల్యే యశస్విని
- తొర్రూరు మున్సిపాలిటీ యశస్వినిరెడ్డి కైవసం
- చక్రం తిప్పిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

**మహా వరంగల్ బ్యూరో:** తొర్రూరు మున్సిపాలిటీని కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కార్యకర్తలతో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్యలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కావ్య మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో ఎట్టకేలకు ప్రజాస్వామ్యమే గెలిచిందని తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పగటి కలలు కన్నాడని, పగటి కలలతో పాటు వెన్నుపోటు కుట్రలకు చరమగీతం పాడి తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లను డ్రా పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ దక్కించుకుందన్నారు. ఏడిచే మగాళ్లను ఎన్నటికీ నమ్మరాదని, ఏడిచి ప్రజలను మోసం చేయడంలో దయాకర్ రావు ఘనుడని ఆరో పించారు. తొర్రూరు మున్సిపాలిటీని కైవసం చేసుకు నేందుకు అనేక కుట్రలు చేశాడని, కాంగ్రెస్ కార్యకర్తల పైకి బీఆర్ఎస్ కార్యకర్తలను ఉసిగొల్పి భౌతిక దాడులకు పాల్పడ్డాడని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలు, ప్రజలు అంటేనే కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. డ్రా పద్ధతిలో కాంగ్రెస్ అభ్యర్థులే చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు సాధించుకోవడం ప్రజాస్వామ్యం కాంగ్రెస్ వైపు ఉందని స్పష్టమైందని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన మున్సిపోల్ ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్ కార్య కర్తలు, అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు, శక్తివం చన లేకుండా, నిస్వార్థంతో కృషి చేశారని, తొర్రూరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడమే లక్ష్యంగా పనిచేశారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సహకా రంతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దయాకర్ రావును ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కొట్టిన దెబ్బకు కోలుకోలేదని, 2026 తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎంపీ కావ్య కొట్టిన దెబ్బకు లేవలేని స్థితిలో పడిపోయాడని తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీ అగ్నిపరీక్షల ఎన్నికల్లో కార్యకర్తల కష్టానికి వెలకట్టలేమని, అదే స్ఫూర్తితో రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలి పించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపికకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సమానంగా ఉన్నప్పటికీ డ్రా పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అదృష్టం వరిం చిందని తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలు మరింత బాధ్యతను పెంచాయని, పాలకుర్తి నియోజక వర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆనందం లేదని, తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డ్రాలో విజయం సాధించడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయని ఎమ్మెల్యే తెలిపారు.





# జర్నలిస్ట్ కప్-2026కు ఎమ్మెల్యే పాయం

# డిఎస్పీకి ఆహ్వానం అందించిన జర్నలిస్టులు

**పినపాక ,మహా:** పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్ట్ కప్--2026 క్రికెట్ టోర్నమెంట్ కు ఆహ్వానం అందజేశారు. పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్ జర్నలిస్టులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మధ్య స్నేహభావం, క్రీడాస్ఫూర్తి మరియు ఐక్యతను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతలతో పాటు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి దిశానిర్దేశం చేసే వర్గమని, వారిలో ఐక్యత మరియు సత్సంబంధాలు పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా కార్యక్రమాలు అవసరమని అన్నారు. టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి, సిఐ నాగబాబు,



ఎస్సైలను కలిసి ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, సనప భరత్, కట్టా శ్రీనివాసరావు, బూరా శంకర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.